జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

మంగళవారం 13 అక్టోబర్ 2026 పేజీలు:13











## దుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మున్సిపాలిటీలో 10వ వార్డు దుర్గానగర్‌లో నిర్వహించిన దుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ రాధా చిన్ని కృష్ణ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అదేవిధంగా దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. - మిగతా 2 లో..

# ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన...!

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ బి

### - డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఏఐసిసి కార్యదర్శి

**ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పిలుపు మేరకు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు నిరసనగా ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి నల్ల రిబ్బన్లు ధరించి కేంద్ర ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరును నిరసిస్తూ ఈ సందర్భంగా డాక్టర్.ఎస్. ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో

- మిగతా 2 లో..





# నాయి బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలి

## -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ రెడ్డి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**



నాయి బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ మాట్లాడుతూ నేడు మూడు దశాబ్దాల కల నెరవేరిందని ఈ భవనం మా ఐక్యతకు, ఆత్మగౌరవానికి,చైతన్యానికి ప్రతీకఅని,చరిత్రలో అందానికి, ఆరోగ్యానికి నాయి బ్రాహ్మణులు ముందుండి సేవ చేస్తున్నారని,పురుడు నుండి పెళ్లి పీటల వరకు

- మిగతా 2 లో..



# ప్రొబేషన్ పూర్తి..
# ఉద్యోగులకు కొత్త బాధ్యతలు!

### - 47 మంది నాలుగో తరగతి ఉద్యోగులు, రికార్డు అసిస్టెంట్లకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అభినందనలు

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12**

**(ప్రజా జ్యోతి బ్యూరో):**



జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న 47 మంది ఉద్యోగులు ప్రొబేషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను సోమవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.వివిధ శాఖల్లో పనిచేస్తున్న 38 మంది నాలుగో తరగతి ఉద్యోగులు, తొమ్మిది మంది రికార్డు అసిస్టెంట్లు ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసుకోవడం పట్ల కలెక్టర్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. - మిగతా 2 లో..

# ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన...!

మొదటిపేజీ తరువాయి



ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం నిలబెట్టేలా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని ఆయన అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.బిఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.బి

# నాయి బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలి -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి



మైలపోలనుండి కర్మకాండల వరకు మంగలి లేనిదే కార్యక్రమం ముందుకు సాగదని,సమాజ నాగరికతకు,అభివృద్ధికి సేవా కులమైన నాయి బ్రాహ్మణుల పాత్ర అద్వితీయమని కొనియాడారు.నియోజకవర్గంలోని అన్నికులాలు సమానంగా అభివృద్ధి చెందేలా అందరం ఒకే కుటుంబంలా ముందుకు వెళ్తున్నామని,నాయి బ్రాహ్మణులు ఆత్మన్యూనతను వీడి రాజకీయ,సామాజిక,ఆర్థికరంగాలలో అభివృద్ధి సాధించాలని,రాజకీయాల్లో రాణించాలనే ఆసక్తి ఉంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయని తెలిపారు.కమ్యూనిటీహాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,డ్రైనేజీ వ్యవస్థ మరియు సి.సి రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని,అర్హులైన పేదనాయి బ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,ప్రభుత్వ కాంప్లెక్స్ లో షాపుల కేటాయింపు విషయంలో సానుకూలంగా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు,మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదంరమేష్,10వ,వా ర్డు కౌన్సిలర్ నారాయణ చారి,9వ వార్డు కౌన్సిలర్ అలివేలమ్మ,కౌన్సిలర్ శంకర్, నాయీబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సదుర్ల తిర్పతయ్య,జిల్లా అధ్యక్షుడు కానుగుల శ్రీనివాస్,పురుషోత్తం,శివుడు,అలంకార్ బాలస్వామి,వట్టెం బాలస్వామి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొబేషన్ పూర్తి.. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు!

మొదటిపేజీ తరువాయి

**బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి:**

ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, మెరుగైన సేవలు అందించేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించినప్పుడే ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు.ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న ఉద్యోగులు భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధతతో పనిచేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమంలో - పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి, సులోచనమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. శ్రీధర్, ఉప్పరి బసవరాజ్, పానంపల్లి రాముడు, 11వ వార్డు ఇంచార్జ్ తెలుగు తాయప్ప, 14వ వార్డు ఇంచార్జ్ మేస్త్రి శీను, మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మన్న, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ శాలు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడ్వకేట్ కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్దకల్ భక్త మార్కండేయ దేవస్థానంలో గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం

## - శరన్నవరాత్రుల రెండో రోజు ప్రత్యేక పూజలు.. కుంకుమార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు

**మల్దకల్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారిని పసుపు రంగు చీరతో అలంకరించి,వివిధ రకాల పుష్పాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళల ఆధ్వర్యంలో కుంకు మార్చనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలకు అల్పాహార దాతలుగా దామ శిరీష--సురేందర్,క్యామ పల్లవి--శివకుమార్ దంపతులు వ్యవహరించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ కుమార్,ఆలయ మహిళా అధ్యక్షురాలు సురేఖ పూజా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈ ఉత్సవాల్లో పద్మశాలి కుల బాంధవులు, మహిళలు,బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల సహకారంతో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆలయ అధ్యక్షులు దామ నరేష్,కమిటీ సభ్యులు తెలిపారు.

# షోకాజ్ నోటీసు లేకుండా తొలగింపుపై అశోక్ గౌడ్ ఫిర్యాదు

## మాగనూరు బీజేపీ మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి వ్యవహారశైలిపై జిల్లా అధ్యక్షుడికి వినతి

**మాగనూరు, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**



బీజేపీ మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తనను షోకాజ్ నోటీసు ఇవ్వకుండా తొలగించడంపై అశోక్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పార్టీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని అశోక్ గౌడ్ కోరారు. మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ, ఆయన వ్యవహారశైలిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడిని కోరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. విద్యాసాగర్, మాజీ మండల అధ్యక్షుడు జి. నారాయణ, బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్, కౌన్సిలర్, బీజేవైఎం నాయకుడు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి -లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ నిహారిక

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారసంస్థ ఆధ్వర్యంలో సోమవారం తూడుకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్రెటరీ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నిహారిక హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు.అవగాహన కలిగి ఉండడం వల్ల సమాజంలో నేరాలు జరగకుండా అరికట్టవచ్చని,ముఖ్యంగా యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ తీసుకోవడంవల్ల మొత్తం కుటుంబం ఆర్థికంగా,మానసికంగా దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు.ప్రస్తుత సమాజంలో చాలా మంది సైబర్ నేరాలకు గురి అవుతున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు తమ బ్యాంకు వివరాలుకానీ ఓ టీ పి కానీ తెలియని వ్యక్తులకు చెప్పకూడదన్నారు.ఎవరైనా న్యాయ వాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారుంటే వారికి మా సంస్థ తరుపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు.కార్యక్రమం లో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డి ఫెన్స్ కౌన్సిల్,సర్పంచ్ లక్ష్మీ,పంచాయతీ కార్యదర్శి ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 7 వినతులు

## - ప్రజావాణి వినతులను చట్టప్రకారం పరిష్కరించాలి - జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిరహించిన ప్రజావాణి కి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 07 ఫిర్యాదులను ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్వీరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వచ్చిన 07 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 4,తగు న్యాయం సంబంధించిన అర్జీలు 3 వచ్చాయాని వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు.అనంతరం ఎస్పీమాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకుంటూ, సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గర య్యేలా,శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని అన్నారు.



# పదవ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన టి.అలెక్స్

**ఇటిక్యాల ,ఎర్రవల్లి (ప్రజా జ్యోతి) అక్టోబర్ 12:**

ఎర్రవల్లి మండలం కేంద్రంలో ఉన్నటువంటి10వ బెటాలియన్ లో నూతన కమాండెంట్‌గా టి.అలెక్స్ ఆదివారం, 11 అక్టోబర్ 2026న బెటాలియన్ లో కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బెటాలియన్‌లోని అధికారులతో ఆయన సమావేశమై పరిచయాలు చేసుకుంటూ వారి విధులు,బాధ్యతలు మరియు బెటాలియన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. అదేవిధంగా బెటాలియన్ లో అభివృద్ధి కార్యక్రమాలు మరియు విధి నిర్వహణ సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.





# మాగనూరు కాంగ్రెస్ మండల కమిటీలు ఎన్నిక

మాగనూరు, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)





తెలంగాణ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మాగనూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీలను ఎన్నుకున్నారు.కార్యకర్తల అభిప్రాయాల మేరకు మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ, బీసీ, మైనార్టీ సెల్, మహిళా విభాగం కమిటీల సభ్యులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ సెల్ల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వేణు గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్, పార్టీ సీనియర్ నాయకులు ఉజ్జలి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కొల్పూరు శంకర్ లింగం, వాకిటి శ్రీనివాసులు, టప్ప రమేష్, భాస్కర్, బీవీఎన్ నరేష్, ఉజ్జలి కృష్ణయ్య, వడ్వాట్ సర్పంచ్ రవీందర్, దండు సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లను పక్కడ్బందిగా చేపట్టాలి

### -మినీ ట్యాంక్ బండ్‌పై పారుశుద్ధ్యం పనులు చేపట్టాలి

### -ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ :: అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్‌పై దసరా పండుగ సందర్భంగా చేపట్టిన శుభ్రత,పారిశుద్ధ్య ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పరిశీలించారు. దసరా పండుగకు ట్యాంక్ బండ్‌కు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని,ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి పండుగకువచ్చే వారికి సౌకర్యవంతమైనవాతావరణం కల్పించేలా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తీగల సునెంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,పట్టణ అధ్యక్షుడు జక్కారాజు, కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.





# "రంగులు వేస్తే అభివృద్ధి కాదు.. అసంపూర్తి పనులు పూర్తి చేయాలి!"

- పాలమూరు అభివృద్ధికి పదేళ్ల ప్రగతే సాక్ష్యం!
- నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలి.. రైతులకు సాగునీరు, విద్యుత్ అందించాలి
- మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్





మహబూబ్‌నగర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో):

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల ఏర్పాటు జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ వైద్య విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, కళాశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో రూపొందించిన పుస్తకాన్ని విద్యార్థులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు ఆకలి కేకలు, వలసలు, సాగునీటి కష్టాలతో పాలమూరు ప్రాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని గుర్తుచేశారు. తల్లిదండ్రులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తూ, పిల్లలను ఇళ్ల వద్దే ఉంచాల్సిన పరిస్థితులు ఉండేవని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందనే నమ్మకంతో కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమించామని తెలిపారు.

### పదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి:

తెలంగాణ సాధన అనంతరం మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేశామని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మెడికల్ కాలేజీలు, గురుకులాలు, రైతు బీమా, రైతు భరోసా వంటి కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అమర్ రాజా సంస్థ, ఐటీ టవర్‌ను తీసుకువచ్చామని పేర్కొన్నారు.జిల్లాలో రహదారుల విస్తరణ, బైపాస్ నిర్మాణం వంటి పనులు చేపట్టామని వివరించారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన సమయంలో నిర్మాణానికి చాలా సంవత్సరాలు పడుతుందని కొందరు భావించినప్పటికీ, ఏడాదిలోనే పనులు దాదాపుగా పూర్తి చేశామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి మెడికల్ కాలేజీని మహబూబ్‌నగర్‌కు కేటాయించినందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### రిజర్వాయర్లతో సాగునీటి భరోసా కల్పించాలి:

ఉద్దండాపూర్, కర్వెన రిజర్వాయర్ల పనులు పూర్తి చేశామని, కాలువల నిర్మాణం పూర్తయితే సుమారు 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, విద్యుత్ సరఫరాలో ఇబ్బందుల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిరంతర విద్యుత్‌తో పాటు సాగునీరు కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే అత్యధిక వైశాల్యం కలిగిన పార్క్ మహబూబ్‌నగర్‌లో ఉందని పేర్కొంటూ, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

### అసంపూర్తి పనులను పూర్తి చేయాలి:

జిల్లాలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను ప్రభుత్వం ప్రాధాన్యతతో పూర్తి చేయాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఏదైనా అభివృద్ధి పనిని చేపట్టే ముందు సమగ్ర ప్రణాళిక, ప్రభుత్వ అనుమతులు, అవసరమైన నిధులు తదితర అంశాలను పరిశీలించి పనులు పూర్తి చేయాలని సూచించారు. సగంలో నిలిచిపోయిన పనులకు పైపైన మరమ్మతులు చేసి, రేకులు వేసి, రంగులు అద్దినంత మాత్రాన అభివృద్ధి పూర్తయినట్లు కాదని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఉపయోగపడేలా పనులను నాణ్యతతో పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదని పేర్కొన్నారు. మన్యంకొండ రోప్‌వే పనులు నిలిచిపోయాయని, ట్యాంక్‌బండ్ పనులను కూడా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడేలా నిలిచిపోయిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అభివృద్ధి కోసం గతంలో చేపట్టిన పనులను కొనసాగిస్తూ, అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట కార్పొరేటర్లు శరత్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీను నాయక్, కుర్వ శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి శేషగిరి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**మాగనూరు, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**

అమ్మపల్లి గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు, మక్తల్ మాజీ ఉపసర్పంచ్ వాకిటి శేషగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గూడెం శ్రీనివాసులు ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శేషగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు చేయూత అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు గూడెం శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాసులును పలువురు అభినందించారు.




# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి!

**- కార్మికుల హక్కుల పరిరక్షణకు అధికారులు చొరవ చూపాలి**
**- 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**



వెట్టిచాకిరీ నిర్మూలనతో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు సూచించారు. వెట్టిచాకిరీ బాధితులను గుర్తించి, వారికి విముక్తి కల్పించడంతో పాటు తగిన పునరావాసం అందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వివిధ అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వెట్టిచాకిరీకి గురవుతున్న కార్మికులను గుర్తించడంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.



**కార్మికులకు చట్టపరమైన హక్కులపై అవగాహన:**

'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనం జిల్లావ్యాప్తంగా పర్యటించి వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులు, శ్రమ దోపిడీని అరికట్టే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించనుంది. ప్రచార సామగ్రి ద్వారా కార్మికులకు తమ చట్టపరమైన హక్కులు, ప్రభుత్వం అందించే రక్షణ వ్యవస్థలు, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయంపై వివరించనున్నారు. వెట్టిచాకిరీ అనేది కార్మికుల స్వేచ్ఛను హరించడమే కాకుండా వారి కుటుంబాల జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్య. ఇలాంటి పరిస్థితులను అరికట్టేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాధితులకు విముక్తి కల్పించి గౌరవప్రదమైన జీవనం సాగించేలా పునరావాస చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

**సమస్య ఉంటే టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయండి:**

వెట్టిచాకిరీ లేదా కార్మికుల దోపిడీకి సంబంధించిన సమాచారం అందించేందుకు, సహాయం పొందేందుకు 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. వెట్టిచాకిరీ నిర్మూలనకు ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని, బాధితులను గుర్తించి వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సాయి శివానీ, కార్మిక శాఖ ఇన్‌చార్జి అసిస్టెంట్ కమిషనర్ మహమ్మద్ అల్తాఫ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్దకల్ వాసవి ఆలయంలో ఘనంగా గాయత్రీ హోమం

**మల్దకల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మల్దకల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రీ హోమాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రవి ప్రద్యుమ్న అమ్మవారికి అలంకార సేవలు,అర్చనలు,కైంకర్యాలు నిర్వహించారు. దాతలు పల్లా నరసింహయ్య,నాగరదొడ్డి రాఘవేంద్ర గుప్తా,గట్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం దాతలను దేవాలయం తరఫున శాలువాలతో ఘనంగా సన్మానించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించగా,అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు,సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



# మత్స్యశాఖ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా గుంటి మహేశ్వర్

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల పరిధిలోని గోవర్ధనగిరి మత్స్యశాఖ సంఘం నూతన కమిటీ ఎన్నికలు సోమవారం నిర్వ హించారు. మత్స్యశాఖ ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గుంటి మహేశ్వర్, ఉపాధ్యక్షుడిగా యాటగిరి కురుమయ్య, కార్యదర్శిగా ధర్గేష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు. అలాగే సంఘం సభ్యులుగా బొలెమోని పెంటయ్య, మేకల ఆంజనేయులు, సింగనమోని భగవంతు, పరిషరాముడు, పర్వతమ్మ, గోవిందమ్మలను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.





# పూల సోయగాలతో.. ఆటపాటల సందడితో బతుకమ్మ సంబరాలు.!

## - మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో మూడో రోజు వేడుకలు ఘనంగా నిర్వహణ

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఘనంగా జరిగాయి. మూడో రోజు బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళా ఉద్యోగినులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాల్గొని సందడి చేశారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు, ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి ఏ. నిర్మల, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.



### పూల పండుగలో మహిళా ఉద్యోగినుల సందడి:

మహిళా, శిశు సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ, గృహ నిర్మాణ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ కోలాటాలు, ఆటపాటలతో ఆనందంగా గడిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో ఉత్సాహాన్ని నింపింది. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే మహిళా ఉద్యోగినులు సంప్రదాయ పండుగలో భాగస్వాములై తమ సంస్కృతీ సంప్రదాయాలను చాటుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల సందడి, సంప్రదాయ గీతాలతో కలెక్టరేట్ ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబించేలా మూడో రోజు బతుకమ్మ వేడుకలు కన్నులపండువగా సాగాయి.

# జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు గర్వకారణం

## - జర్నలిస్ట్ ఎల్ చందు నాయక్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో)**

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలులో నాగర్ కర్నూలు జిల్లాకు జాతీయస్థాయిలో అవార్డు లభించడం గర్వకారణమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూహెచ్--143) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎల్. చందునాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ ఉత్పాదకత పెంపు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకంలో జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. నాగర్ కర్నూలు జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో కృషి చేసిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు మరోసారి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జిల్లా మరిన్ని విజయాలు సాధించాలని చందునాయక్ ఆకాంక్షించారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కెరీర్‌పై దిశానిర్దేశం!

## - 9వ తరగతి నుంచే భవిష్యత్తుకు బాటలు.. 'మై సెల్ఫ్' కార్యక్రమానికి శ్రీకారం

## - ఎ స్క్వేర్ ఫౌండేషన్‌తో విద్యాశాఖ ఒప్పందం..

## 150 పాఠశాలల్లో అమలుకు ప్రణాళిక

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి భవిష్యత్తులో సరైన విద్యా మార్గాన్ని ఎంచుకునేలా మార్గనిర్దేశం చేసేందుకు జిల్లా విద్యాశాఖ ముందడుగు వేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఎ స్క్వేర్ ఫౌండేషన్‌తో జిల్లా విద్యాశాఖ సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం జరిగింది.



### 9వ తరగతి నుంచే కెరీర్‌పై అవగాహన:

ఈ సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ఎ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'మై సెల్ఫ్' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సామాజిక, భావోద్వేగ అభ్యసనతో పాటు కెరీర్ కౌన్సెలింగ్ అందించనున్నట్లు తెలిపారు. విద్యా సంవత్సరం పొడవునా మొత్తం 24 సెషన్ల ద్వారా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారని వివరించారు. పదో తరగతి అనంతరం ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూపును ఎంచుకోవాలి? తదుపరి ఏ కోర్సులు చదవాలి? తమ ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా ఎలాంటి వృత్తిని ఎంచుకోవాలి? అనే అంశాలపై విద్యార్థులకు స్పష్టత కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. తొలుత 9వ తరగతి విద్యార్థులతో ప్రారంభించి, వారు వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతికి చేరినప్పటికీ ఈ కార్యక్రమాన్ని కొనసాగించేలా ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

### పాఠాలతో పాటు జీవిత నైపుణ్యాలూ ముఖ్యం:

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలోని అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే నైపుణ్యాలను పెంపొందించడం కూడా ముఖ్యమని ఎ స్క్వేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీలక్ష్మి తెలిపారు.'మై సెల్ఫ్' కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, ఇతరులతో సత్సంబంధాలు ఏర్పరచుకోవడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన జీవిత నైపుణ్యాలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

### 150 ప్రభుత్వ పాఠశాలల్లో అమలుకు ప్రణాళిక:

ప్రస్తుతం ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉన్న సుమారు 150 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు ఎ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించడంతో పాటు, పదో తరగతి తర్వాత విద్యా ప్రణాళికను ముందుగానే రూపొందించుకునే అవకాశం లభించనుంది. సరైన సమయంలో సరైన మార్గదర్శనం అందితే విద్యార్థులు తమ సామర్థ్యాలకు తగిన విద్యా, వృత్తి అవకాశాలను ఎంచుకునేందుకు వీలవుతుంది. ఈ దిశగా జిల్లా విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చనుంది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివానీ, ఎ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి దీపిక తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ధర్మ మండల యువజన నాయకులు వడ్డేపల్లి అజయ్ కుమార్

**అలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**





వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గాయత్రి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని మంజుల ధర్మ ,వడ్డేపల్లి అజయ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన నాయకులు వడ్డేపల్లి అజయ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని వారు ప్రార్థించారు. అలాగే శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, శుభాలను నింపాలని ఆకాంక్షించారు.

**( శాలువాలతో ఘన సన్మానం)**

అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి అజయ్ కుమార్ ని, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ధర్మ ని,10వ వార్డు నాయకులు తిమ్మప్పని శాలువాలతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దివ్య కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించాం ఈ కార్యక్రమంలో 10వ వార్డు తిమ్మప్ప ,నాయకి రాముడు,నాయకి వేణు, గోకారి ,వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయంలో ఉత్తమ రైతుగా ఢిల్లీలో అవార్డు కలెక్టర్, డి ఏ ఓ, సైంటిస్ట్ ల సమక్షంలో అవార్డు ప్రధానం

### - దేశ వ్యాప్తంగా వంద జిల్లాల్లో గద్వాల జిల్లా తరపున ఎంపికైన రైతు ప్రహ్లాధ రెడ్డి.

**అలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మండల పరిధిలోఉప్పల గ్రామానికి చెందిన ప్రహ్లాధ రెడ్డి ఎక్స్ ఎంపీపీ, కి ఢిల్లీలో అరుదైన గౌరవం దక్కింది. అదేవిధంగా ప్రధాన మంత్రి ధన – ధాన్య కృషి యోజన పథకం అమలులో భాగంగా ఆయనకు ఈ అవకాశం దక్కింది. అలాగే ఆర్గానిక్ వ్యవసాయంలో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో పురోగతి సాధించిన వంద మంది రైతులను ప్రభుత్వం ఎంపిక చేసింది. (తెలంగాణ రాష్ట్రం, గద్వాల జిల్లా నుంచి ఆర్గానిక్ వ్యవసాయంలో)

**కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది.**



ఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్ లో సోమవారం (12-10-2026) జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా , డి ఏ. ఓ,వీరప్ప , సైంటిస్ట్ అర్చన గార్ల సమక్షంలో ప్రహ్లాధ రెడ్డి కి కేంద్ర ప్రభుత్వం అవార్డును అంద జేసింది. ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లుగా ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న తనను గుర్తించిన ప్రభుత్వానికి , అధికారులకులి ఆయన ధన్యవాదములు తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు ఆర్గానిక్ వ్యవసాయం లో ఇంకా పురోగతి సాధించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రహ్లాధరెడ్డి కి ఈ అరుదైన గౌరవం లభించడంతో రైతులు, మిత్రులు, రాజకీయ ప్రముఖులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# ఎల్‌నినో ముప్పు.. రైతులు అప్రమత్తంగా ఉండాలి!

### - రబీలో వైవిధ్య పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

### - రైతు వేదికల ద్వారా అవగాహన.. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, రబీ సీజన్‌లో వైవిధ్య పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తులో ఏర్పడే వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రైతు వేదికల ద్వారా నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా ధర్మాపూర్ రైతు వేదికలో కలెక్టర్ రైతులతో మాట్లాడారు.

**తాగునీటికి ప్రాధాన్యం.. నీటి వినియోగంలో జాగ్రత్తలు:**

వీడియో కాన్ఫరెన్స్‌లో ఢిల్లీ నుంచి పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చని అంచనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా యంత్రాంగం ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు వివరించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

**వరికి ప్రత్యామ్నాయంగా వైవిధ్య పంటలు:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితులపై రైతులను ముందుగానే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు.రబీ సీజన్‌లో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని అధికారులకు సూచించారు.

**వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాన్ని తగ్గించుకోవాలి:**

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలపై మార్చి, ఏప్రిల్ నెల నుంచే జిల్లాలో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి సాగు చేసిన కొంతమంది రైతులు పంట నష్టపోయారని పేర్కొన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే వరికి బదులుగా పప్పుదినుసులు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటలను సాగు చేయడంపై దృష్టి పెట్టాలని తెలిపారు. వైవిధ్య పంటలను సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితుల్లోనూ పంట నష్టాలను కొంతవరకు తగ్గించుకొని ఆదాయం పొందగలిగారని వివరించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని, గ్రామాల్లో రైతులు పరస్పరం చర్చించుకొని స్థానిక పరిస్థితులకు తగిన



పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**వదంతులను నమ్మొద్దు.. అధికారుల సూచనలు పాటించాలి**

ఎల్‌నినో ప్రభావంపై వచ్చే వదంతులను నమ్మకుండా శాస్త్రీయ సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి రైతులకు సూచించారు. రైతులు, ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో వ్యవహరిస్తూ వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు సహకరించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌తో పాటు విద్యుత్, వాతావరణ, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టనున్న చర్యలను వివరించారు. ధర్మాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, డీఆర్‌డీఓ నర్సింహులు, మత్స్య శాఖ అధికారిణి రాధా రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ, జోగులాంబ గద్వాల జిల్లా యువ నాయకురాలు డికె స్నిగ్ధా రెడ్డి ఆదేశాల మేరకు గద్వాల పట్టణంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం..

## - మహిళలపై వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: సమతా మధు గౌడ్.





**ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మహిళా మోర్చా సమత మధు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్‌పై మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణల నేపథ్యంలో వైస్సార్ చౌక్ లో నిరసన, కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్‌పై మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలని, ఎంపీ పదవిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఢిల్లీలో మహిళా కానిస్టేబుల్‌తో రాహుల్ గాంధీ దురుసుగా ప్రవర్తించారంటూ వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, ఈ ఘటనపై కూడా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మనీపూర్ ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, శ్యామ్, రాష్ట్రమహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు కుంటల మాధవి, భారతి, మంజులరాణి, రమాదేవి, మన్కి బాత్ కన్వీనర్ నరసింహయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు..

# దుర్గామాతను దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

**ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ ఫ్రీడమ్ పార్క్ నందు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా బ్లాక్ షాడో యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను బాసు శ్యామల దర్శించుకుని, కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులను పొందారు అనంతరం, బాసు శ్యామల ని కమిటీ సభ్యులు పూల బొక్కే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మోనేష్ మరోజు, శేఖర్ నాయుడు, వినయ్, రాముడు, ప్రభాకర్, అరవింద్, చాకలి శ్రీనివాసులు, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....





# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు!

## - ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దు.. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోండి

## - ప్రజావాణికి 101 వినతులు.. అధికారులకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో):**



ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి దరఖాస్తుపై బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వివరించిన సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు భరోసా ఇచ్చారు.

**క్షేత్రస్థాయి పరిశీలనతో సమస్యలకు పరిష్కారం:**

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా చదివి, వాటిలోని సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న అనంతరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, వారి వినతులపై అధికారులు తగిన శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

**వివిధ శాఖలకు సంబంధించి 101 వినతులు:**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి మొత్తం 101 వినతులను అధికారులు స్వీకరించారు. పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే మరియు రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, మైనింగ్, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి ఏ. నిర్మల, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల్లో అమ్మవారి దివ్య అలంకారాలు.. భక్తులకు కనులవిందు!

## నాగదేవతగా శివకామేశ్వరి గాయత్రీ దేవిగా రాజరాజేశ్వరి మాత దర్శనం

**ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను వివిధ దివ్యరూపాల్లో అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల అలంకారాలు, మంగళహారతులు, భక్తుల ప్రార్థనలతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

**(నాగదేవతగా శివకామేశ్వరి దేవి దర్శనం)**

గద్వాల పిల్లి గుండ్ల ప్రాంతంలోని ముడుపుల ఆంజనేయస్వామి దేవాలయంలో శివకామేశ్వరి దేవిని నాగదేవత అలంకారంలో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత రూపం భక్తులకు దైవభక్తిని, ఆధ్యాత్మిక చింతనను గుర్తుచేస్తుంది. నాగారాధన భారతీయ సంప్రదాయంలో ప్రకృతి పట్ల గౌరవానికి, శ్రేయస్సు పట్ల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. అమ్మవారి దివ్య అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

**(గాయత్రీ దేవిగా రాజరాజేశ్వరి మాత)**

గద్వాల పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలీ సమాజం ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి మాతను గాయత్రీ దేవి అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రీ దేవి జ్ఞానానికి, పవిత్రతకు, సద్బుద్ధికి ప్రతీకగా పూజలందుకుంటారు. గాయత్రీ మంత్రం మనసుకు ప్రశాంతతను, ఆలోచనలకు సానుకూలతను అందిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా దసరా శరన్నవరాత్రుల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తూ భక్తిభావాన్ని పెంపొందిస్తున్నారు.



ఆలయాల్లో జరుగుతున్న ప్రత్యేక పూజలు, అలంకారాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గద్వాల పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.



అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించుకున్నారు.

## నీలం మధుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలి

### - ముఖ్యమంత్రి కి మత్స్యకారుల సంఘం వినతి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**



ముదిరాజ్ జాతి ముద్దుబిడ్డ నీలం మధు ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని కల్పించాలని జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోరారు. చిట్కూరు గ్రామసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజాసేవలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్ అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని,ముదిరాజ్ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పోరాటయోధుడు పండుగలసాయన్న చరిత్ర ఖ్యాతిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనవంతు కృషి చేస్తూ జాతి గౌరవాన్ని చాటిచెప్పిన నాయకుడిగా గుర్తింపు పొందారని, పదవిలో లేకపోయినా నిరంతరం ప్రజాక్షేత్రంలోఉంటూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైనవారికి అండగా నిలుస్తూ పలు సేవా, సహాయ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల మనిషిగా పేరు సంపాదించుకుని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఎదుగుతూ,ముదిరాజ్ సమాజానికే పరిమితంకాకుండా అణగారిన, వెనుకబడిన అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ సేవాభావం కలిగిన నాయకుడు నీలం మధు ముదిరాజ్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## నాడు జడ్పీ విద్యార్థి! నేడు డిఎస్పి!!

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**



నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2014 లో పదవ తరగతి పూర్తి చేసుకుని నేడు డీఎస్పీ స్థాయికి ఎదిగిన రేవల్లి మండలంశానాయపల్లి గ్రామానికి చెందిన కవితను పలు వురు అభినందించారు. తెలంగాణప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షలో ఎంపికై నేడు డిఎస్పి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న కవిత గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలిచింది.నాటి విద్యార్థిని నేటి డిఎస్పి కవితను నా టి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం శె ట్టి రమేష్ నరహరి,చంద్రమోహన్ నాగరాజు, లక్ష్మయ్య,వందేమాతరం ఫౌండేషన్ బాధ్యులు డాక్టర్. జగన్ సోమవారం అవుట్ పాస్ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీలో చాలువతో సన్మానించి కవితను కుటుంబ సభ్యులను అభినందించి వృత్తిలో రాణిస్తూ సమాజానికి మంచి సేవలను అందించాలని నాటి ఉపాధ్యాయుడు జ గన్ డిఎస్పీ కవిత కు ఆశీస్సులు అందజేశారు.

# ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

- కాత్యాయిని దేవి అలంకరణలో వాసవి మాత

- ఆకట్టుకున్న శివ-పార్వతుల కళ్యాణం

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 56వ, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత కాత్యాయినిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. రెండవరోజు అభిషేక పూజ కార్యక్రమాలతో పాటు గణపతి సుబ్రహ్మణ్యం దుర్గ సరస్వతి లక్ష్మీ హోమాల తో పాటు మహ నీరాజనం అనంతరం తీర్థప్రసాదాల వితరణ నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బిల్లకంటి హరిబాబు, దేవాలయ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ చేపట్టి సాయంకాలం పుష్పార్చన, హారతి పల్లకి సేవతో పాటు ఆలయ ఆవరణలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది.



# గుండెపోటుతో చికిత్స పొందుతున్న నాగిళ్ల భారతమ్మకు ఆర్థిక సహాయం అందజేత

- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య

**వెల్దండ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 12 :**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన నాగిళ్ల భారతమ్మ గుండెపోటుతో హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య హైదరాబాద్ లో ఆసుపత్రికి వెళ్లి భారతమ్మని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. తక్షణ ఆర్థిక సహాయంగా కానుగుల జోగయ్య రూ 5000 రూపాయలు, వార్డు నెంబర్ సభ్యులు శేఖర్ 5000 రూపాయలు మొత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని భారతమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. వారివెంట వెల్దండ మాజీ ఎంపిటీసీ జ్యోతి, నిరంజన్ నాయకులు కట్ట అనిల్ కుమార్, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.



# ఇంటి స్థలాల కోసం ఎదురుచూపులు.. జర్నలిస్టుల ఆవేదన!

## అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు కేటాయించాలి

## నోడల్ ఆఫీసర్‌కు టీయూడబ్ల్యూజే 143 నాయకుల వినతి

**గండీడ్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**




అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే 143 గండీడ్ మండల నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నోడల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 మండల అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ.. గతంలో అర్హులైన జర్నలిస్టులకు సర్వే నంబర్ 44లో ఇంటి స్థలాలు కేటాయించగా, ఆ స్థలంలో రైతు వేదిక నిర్మించారని తెలిపారు. జర్నలిస్టులకు మరోచోట ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేసి, వారి సొంతింటి కలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 మండల ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రసూల్, రవి, భద్రేశ్వర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ డిపోలో వర్కర్స్ యూనియన్ ఘన విజయం

- అభినందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

ఈ నెల 9వ,న జరిగిన ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ డిపోలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియ న్ 271 ఓట్ల భారీ మెజార్టీతో యూనియన్ పూర్తి ఆధిక్యాన్ని సాధించింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. నాగర్ కర్నూల్ డిపోలో పూర్తి మెజార్టీ సాధించడంపై ఎమ్మెల్యే డిపో కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి, యూనియన్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని, యూనియన్‌కు ఎల్లవేళలా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గర్భిణుల ఆరోగ్యం పై అంగన్వాడిలో ప్రత్యేక శ్రద్ధ..... గాదిరాల్ లో గర్భిణులకు పౌష్టికాహారం పై అవగాహన

**మహమ్మదాబాద్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి**

మహమ్మదాబాద్ మండలంలోని గాదిరాల్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు గర్భస్థ శిశువు ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పాలు గుడ్లు ఆకుకూరలు పప్పు ధాన్యాలు తాజా పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ సూచించారు రక్తహీనత నివారణకు ఐరన్ కాల్షియం మాత్రలు వైద్యుల సలహాతో క్రమం తప్పకుండా వాడాలని అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ కార్యదర్శి కృష్ణవేణి అంగన్వాడి టీచర్ సవిత గర్భిణులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## ముగ్గురు నిందితుల అరెస్ట్.. రూ.1,570 నగదు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం

**మాగనూరు, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని వద్వత్ గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట (అందర్ బాహర్) స్థావరంపై మాగనూరు పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఎస్ఐ పి. అశోక్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామ శివారులోని ఓ వ్యవసాయ పొలంలో చెట్టు కింద కొందరు పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ముగ్గురిని అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనాస్థలంలో రూ.1,570 నగదు, ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# బండమీదిపల్లిలో ఐదు బెల్ట్‌షాపుల బీభత్సం!

## - పొలాలే మద్యం విందులకు అడ్డాలు.. అర్ధరాత్రి వరకు మద్యం మత్తులో యువత!

## - బెల్ట్‌షాపులపై ప్రశ్నిస్తే స్పందించని ఎక్సైజ్ అధికారులు.?

## ప్రజల ఆవేదనపై ఉన్నతాధికారులు స్పందించరా.?

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ఒకవైపు కుటుంబాలను కాపాడాల్సిన బాధ్యత.. మరోవైపు గ్రామాల్లో విచ్చలవిడిగా సాగుతున్న మద్యం విక్రయాలు! బండమీదిపల్లిలో ఐదు బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఉదయం 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం కొనుగోళ్లు, చుట్టుపక్కల పంట పొలాలు, చెట్ల కింద మద్యం సేవిస్తూ గుంపులుగా గడుపుతున్న వ్యక్తుల కారణంగా బండమీద పల్లి వాతావరణం ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు సైతం 11వ డివిజన్ బండమిది పల్లి పరిసరాల్లోని పొలాలు, చెట్ల కింద మద్యం సేవిస్తూ విందులు చేసుకుంటున్నారని, దీంతో రైతులు, స్థానిక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. వ్యవసాయ పనులు చేసుకునే పొలాలు మద్యం సేవించే ప్రదేశాలుగా మారితే రైతులు ప్రశాంతంగా తమ పనులు ఎలా చేసుకోవాలన్నది వారి ప్రశ్న.

### ఐదు బెల్ట్‌షాపులా.. గ్రామానికి ఐదు సమస్యలా..?

గ్రామంలో మద్యం విక్రయాలపై స్థానికుల్లో అసంతృప్తి పెరుగుతోంది. బెల్ట్‌షాపుల కారణంగా కుటుంబాల్లో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం సేవించడం వ్యక్తిగత విషయంగా కనిపించినా, దాని ప్రభావం కుటుంబ సభ్యులపై, ముఖ్యంగా మహిళలు, పిల్లలపై పడితే అది సామాజిక సమస్యగా మారుతుంది. ఇంటి ఖర్చులకు ఉపయోగపడాల్సిన డబ్బు మద్యానికి ఖర్చవుతోందా? కుటుంబాల్లో ప్రశాంతత దెబ్బతింటోందా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మద్యం అమ్మకాలతో ఆదాయం ఎవరికైనా రావచ్చు.. కానీ ఆ మద్యం వల్ల ఒక కుటుంబం కష్టాల్లో పడితే ఆ కన్నీళ్లకు బాధ్యులెవరు?

### ప్రజల ఏకగ్రీవ నిర్ణయం.. రూ.50 వేల జరిమానా హెచ్చరిక!

బెల్ట్‌షాపుల వ్యవహారంపై విసిగిపోయిన బండమీదిపల్లి డివిజన్ ప్రజలు ఇక మౌనంగా ఉండకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగిస్తే రూ.50 వేల జరిమానా విధించేలా చర్యలు తీసుకోవడంతోపాటు చట్టపరమైన మార్గాల్లో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే, ఈ జరిమానా హెచ్చరికను అమలు చేయడానికి ప్రజలకు ఏ మేరకు చట్టపరమైన అధికారం ఉందనే అంశం వేరుగా పరిశీలించాల్సి ఉంటుంది. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా, సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేయడం, ఆధారాలను సమర్పించడం, అవసరమైతే న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించడం ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు భావిస్తున్నారు. ప్రజలు ఒక్కటై తమ గ్రామంలో ప్రశాంత వాతావరణం కోరుకుంటున్నప్పుడు, వారి ఆవేదనను సంబంధిత అధికారులు తేలికగా తీసుకోవడం తగదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### 'ఇన్నాళ్లుగా నడుస్తున్నాయి.. ఇప్పుడెందుకు తీసేయాలి?' ఇదేనా అధికారుల సమాధానం.?

బండమీదిపల్లిలో బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలని కోరినప్పుడు ఎక్సైజ్ అధికారులు ఆశించిన రీతిలో స్పందించలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్ట్‌షాపులపై ఫిర్యాదు చేసిన సందర్భంలో ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు స్పందించిన తీరు తమను నిరాశకు గురిచేసిందని బాధితులు చెబుతున్నారు. ఇన్నాళ్లుగా నడుస్తున్న బెల్ట్‌షాపులను ఇప్పుడు ఎందుకు తొలగించాలని ప్రశ్నించినట్లు, వాటిని తొలగించడం సాధ్యం కాదన్న ధోరణిలో మాట్లాడినట్లు వారు ఆరోపిస్తున్నారు. అధి కారుల సంభాషణకు సంబంధించిన ఆడియో వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి ఒక అక్రమం చాలాకాలంగా కొనసాగుతోందని చెప్పడం.. దాన్ని కొనసాగించడానికి సమర్థన అవుతుందా? గతంలో చర్యలు తీసుకోలేదనే కారణంతో ప్రస్తుతం ఫిర్యాదును పట్టించుకోకపోవడం సమంజసమేనా? ప్రజలు ఫిర్యాదు చేస్తే సమస్యను పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై లేదా? అనే ప్రశ్నలు ఇప్పుడు బండమీదిపల్లిలో వినిపిస్తున్నాయి.




### టార్గెట్ల ఒత్తిడా.? అక్రమ విక్రయాలపై నిర్లక్ష్యమా.?

ఎక్సైజ్ శాఖకు లక్ష్యాలు ఉన్నాయనే కారణంతో బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోకుండా ఉండిపోతున్నారా? అనే అనుమానాలను కొందరు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. అయితే, టార్గెట్ల కారణంగా అక్రమ మద్యం విక్రయాలకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలకు సంబంధించి స్వతంత్ర ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ప్రజల ప్రశ్న ఒక్కటే.. మద్యం విక్రయాలు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా? అనుమతులు లేని ప్రదేశాల్లో మద్యం అమ్ముతున్నారా? అనుమతించిన సమయాలు, విక్రయ నిబంధనలు పాటిస్తున్నారా? ఈ అంశాలపై తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖదే. ఆరోపణలు నిజమైతే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి.

### కుటుంబాల కన్నీళ్లకు విలువ లేదా.?

మద్యం దుర్వినియోగం వల్ల ఆర్థికంగా నష్టపోయే కుటుంబాలు, ఇంటి బాధ్యతలను ఒంటరిగా మోసే మహిళలు, తండ్రి మద్యానికి బానిస కావడంతో ఇబ్బందులు పడే పిల్లలు.. ఇలాంటి సమస్యలు ఏ గ్రామంలోనైనా సామాజిక ఆందోళనకు కారణమవుతాయి. అందుకే బెల్ట్‌షాపుల సమస్యను కేవలం అమ్మకాలు, ఆదాయానికి సంబంధించిన అంశంగా చూడకూడదు. ప్రజల భద్రత, కుటుంబాల సంక్షేమం, రైతుల ప్రశాంతత, గ్రామ సామాజిక వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పరిశీలించాలి. మద్యం అమ్మకాల లెక్కలు చూసే అధికారులకు.. ఆ మద్యం వల్ల దెబ్బతింటున్న కుటుంబాల పరిస్థితి కనిపించదా?ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి చర్యలు తీసుకోవడమే అధికారుల విధి. ఫిర్యాదు చేసిన ప్రజలనే నిరుత్సాహపరిచే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ వ్యవస్థపై వారి నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉంది.

### జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించాలి.!

బండమీదిపల్లిలో ఐదు బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

### ప్రధానంగా ప్రజలు కోరుతున్న చర్యలు ఇవే:

– బండమీదిపల్లిలో మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రదేశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి.– సంబంధిత దుకాణాలకు ఉన్న అనుమతులు, మద్యం విక్రయాల స్వరూపం, సమయాలు, నిబంధనల అమలును పరిశీలించాలి.– పంట పొలాలు, చెట్ల కింద మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్న ఫిర్యాదులపై సంబంధిత శాఖలతో కలిసి చర్యలు తీసుకోవాలి.– బెల్ట్‌షాపులపై వచ్చిన ఫిర్యాదులపై ఎక్సైజ్ శాఖ తీసుకున్న చర్యలను వెల్లడించాలి.– సీఐ వెంకటేశ్వర్లుపై వచ్చిన ఆరోపణలను ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించి, తప్పిదాలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.– గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి.

### బండమీదిపల్లి ప్రజలు కోరుతున్నది అసాధ్యమైన కోరిక కాదు..

బండమీదిపల్లి ప్రజలు కోరుతున్నది అసాధ్యమైన కోరిక కాదు తమ ప్రాంతంలో ప్రశాంతమైన వాతావరణం, కుటుంబాలకు భద్రత, రైతులకు ఇబ్బందులు లేని పరిస్థితి. ప్రజల ఫిర్యాదులపై అధికారులు స్పందించడం వారి విధి. సమస్యను పరిశీలించకుండా పక్కన పెట్టడం వల్ల ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉంది. బెల్ట్‌షాపులు కొనసాగాలా? వద్దా? అన్నది చట్టం, అనుమతులు, వాస్తవాల ఆధారంగా తేలాలి. కానీ ప్రజల ఆవేదనను వినకుండా సమస్యను వదిలేయడం మాత్రం పరిష్కారం కాదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, బండమీదిపల్లి ప్రజల ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటుందా? లేక గ్రామస్తులు మరోసారి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందేనా? ఈ ప్రశ్నలకు జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమాధానం కోసం బండమీదిపల్లి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# కారు ప్రమాదంలో వికలాంగుడి జీవితం విలవిల..

# బాధిత కుటుంబానికి అండగా నిలిచేదెవరు.?

## - పరామర్శ కోసం ఎదురుచూస్తున్న జహంగీర్ కుటుంబం..

## - చట్టపరమైన పరిహారం అందే వరకు కృషి చేస్తానన్న వన్‌టౌన్ సీఐ అప్పయ్య

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రమాదం ఒక కుటుంబాన్ని కన్నీటి సంద్రంలో ముంచితే.. ఆ కన్నీటిని తుడిచే చేయి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం మరింత బాధాకరం ! ఓ వైపు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వికలాంగుడు సయ్యద్ జహంగీర్.. మరోవైపు కుటుంబ పెద్దకు ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు. ఇలాంటి క్లిష్ట సమయంలో తమకు భరోసా ఇచ్చే వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నా, ఇప్పటివరకు శ్రీనివాసులు తమను పరామర్శించలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నెల 10వ తేదీ రాత్రి జరిగిన కారు ప్రమాదంలో సయ్యద్ జహంగీర్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగినప్పటి నుంచి కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత సంబంధిత వ్యక్తిపై ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

### మాటలకే పరిమితమా.. పరామర్శ ఎప్పుడూ.?

తమను పరామర్శించేందుకు యాక్సిడెంట్ చేసిన శ్రీనివాసులు ఇప్పటివరకు రాకపోవడంపై బాధిత కుటుంబ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఫోన్‌లో మాట్లాడినప్పటికీ, గత రెండు రోజులుగా వస్తానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితుడి కుటుంబానికి కావాల్సింది మాటల హామీలు మాత్రమే కాదు.. కష్టకాలంలో తమ పక్కన నిలబడి ధైర్యం చెప్పే మానవీయ స్పందన.! బాధితుడు వికలాంగుడు కావడం, తీవ్ర గాయాలతో బాధపడుతుండటం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మార్చిందని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. శ్రీనివాసులు ఎస్సీ కార్పొరేషన్ లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారని, ఈ నేపథ్యంలో ఆయన వ్యవహారశైలిపై సంబంధిత అధికారులు విచారణ జరిపించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అయితే, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధ్యత, పరిహారానికి సంబంధించిన అంశాలు విచారణ ద్వారా తేలాల్సి ఉంది.

### పోలీస్ స్టేషన్‌కు రాకపోవడంపై సీఐ వ్యాఖ్యలు

ఈ ఘటనపై వన్‌టౌన్ సీఐ అప్పయ్య స్పందిస్తూ.. ప్రమాదానికి సంబంధించిన కేసులో సదరు వ్యక్తి కనీసం పోలీస్ స్టేషన్‌కు కూడా రావడం లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లేందుకు నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు.బాధితుడికి జరిగిన నష్టానికి చట్టపరంగా పరిహారం లభించే వరకు చట్టపరంగా, తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సీఐ అప్పయ్య హామీ ఇచ్చినట్లు సమాచారం. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చట్టపరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు పోలీసుల స్పందన కీలకంగా మారనుంది.

### బాధితుడికి న్యాయం జరిగేనా.?

ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి వైద్య సహాయం అందడంతో పాటు, బాధిత కుటుంబానికి న్యాయపరంగా అందాల్సిన పరిహారం విషయంలోనూ స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించి బాధ్యత ఎవరిది.? బాధితుడికి జరిగిన నష్టాన్ని ఎలా అంచనా వేస్తారు.? చట్ట ప్రకారం ఎలాంటి పరిహారం లభించే అవకాశం ఉంది.? అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక ప్రమాదం శరీరాన్ని గాయపరచవచ్చు.. కానీ



ఆపదలో ఉన్న కుటుంబాన్ని పట్టించుకోకపోవడం వారి మనసును మరింత గాయపరుస్తుంది. బాధిత కుటుంబానికి ఇప్పుడు కావాల్సింది పరామర్శ మాత్రమే కాదు.. భరోసా, న్యాయం, చట్టబద్ధమైన పరిహారం.!జిల్లా ఉన్నతాధికారులు ఈ ఘటనపై స్పందించి, బాధితుడి వైద్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కుటుంబానికి అవసరమైన సహకారం అందేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. సయ్యద్ జహంగీర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఈ వ్యవహారం అధికారుల దృష్టిలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఐదవ శక్తిపీఠాన్ని దర్శించుకున్న మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ

**ఆలంపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో రెండవ రోజు అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన, ఐదవ శక్తిపీఠం ప్రసిద్ధ అలంపూర్ జోగులాంబ అమ్మవారి క్షేత్రాన్ని దర్శించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయం ప్రకారం, మొదటగా గణపతిని, బాలబ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు చేశారు.అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనలు అందించారు. అనంతరంపూజా కార్యక్రమాల్లో ఎంపీ డీకే అరుణ తో పాటు ఆమె సోదరీమణులు కూడా పాల్గొన్నారు ఎంపీ మాట్లాడుతూ కరువు పరిస్థితులు పోవాలని,సాగు,త్రాగునీటి కొరత రాకుండా, పాడి పంటలను సస్యశ్యామలంగా చూడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీ డీకే అరుణ ప్రార్థించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి,

## -అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య,దేవ సహాయం

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య,దేవ సహాయంలు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అదన పు కలెక్టర్లు,ఇతర అధికారులకు వినతి పత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు.నేటి ప్రజావాణికి 46 ఫిర్యాదులు వచ్చాయని వాటిని సంబంధితజిల్లా అధికారులకు అందించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు,కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,వివిధ విభాగాల సూపరింటెండెంట్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు!

## - బాధితులకు సత్వర న్యాయం అందించాలి: జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అనవసర జాప్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు.

### ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ

ప్రజలు సమర్పించిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తుపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.

### బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

సమస్యలతో పోలీస్ శాఖను ఆశ్రయించే బాధితులతో అధికారులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదులను సానుకూల దృక్పథంతో పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును బాధ్యతగా తీసుకుని, నిర్ణీత సమయంలో పరిష్కారం లభించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం చేయడం, వారి సమస్యలకు చట్టపరిధిలో పరిష్కారం చూపడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని పేర్కొన్న ఎస్పీ డి.జానకి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా



పోలీస్ అధికారులు విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# ఎస్ఐఆర్‌పై అపోహలు సృష్టించడం సరికాదు.. ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు!

## - కాంగ్రెస్‌తో పాటు ఇతరులు ఎస్ఐఆర్‌పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

## - బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప



**మహబూబ్‌నగర్:**

ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) ప్రక్రియపై ప్రజల్లో అపోహలు సృష్టించడం, వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్‌తో పాటు మరికొందరు వివక్షతో వ్యవహరిస్తూ ప్రజల్లో అనవసరమైన ఆందోళన కలిగించేలా ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటరు జాబితాలో స్థానం కల్పించడం, జాబితాలోని తప్పులను సరిదిద్దడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు చేపట్టే సవరణ ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను రాజకీయ కోణంలో చూడకుండా, దాని ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజల్లో అనుమానాలు సృష్టించడం, సరైన సమాచారం లేకుండా విమర్శలు చేయడం వల్ల ఓటర్లలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని డాక్టర్ వెన్న ఈశ్వరప్ప అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజలకు వాస్తవాలను వివరించడంతో పాటు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందుబాటులో ఉండేలా చూడటం, ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దుకోవడం, ప్రజాస్వామ్య ప్రక్రియపై అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప పేర్కొన్నారు.